VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

RNI NO : APTEL/2016/69464

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 9

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 5 జూన్ 2026


## ఏపీ కేబినెట్ భేటీ.. 'అమరావతి ఐ' సహా కీలక ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- లండన్ ఐ తరహాలో అమరావతిలో 'అమరావతి ఐ' నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పెంచుతూ కీలక నిర్ణయం
- రాష్ట్రానికి కొత్త విమానయాన పాలసీ, పర్యాటకాన్ని పెంచేలా బీచ్ షాక్‌ల ఏర్పాటు
- అగ్రిగోల్డ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టుకు సిబ్బంది నియామకం, సబ్ కమిటీ ఏర్పాటు
- పోలవరం ఎడమ కాలువకు సవరించిన అంచనాలు, పలు పారిశ్రామిక ప్రాజెక్టులకు భూకేటాయింపులు





**అమరావతి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేసే పలు చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చే 'అమరావతి ఐ' ప్రాజెక్టు నుంచి గ్రామీణ పేదల బతుకులకు భరోసా ఇచ్చే కొత్త ఉపాధి హామీ పథకం వరకు దాదాపు 35కు పైగా కీలక అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి ఆమోదముద్ర వేసింది. సమావేశం అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను సమగ్రంగా వివరించారు.




**అమరావతికి ఐకానిక్‌గా 'అమరావతి ఐ'..** లండన్, దుబాయ్ నగరాల్లోని ఐకానిక్ నిర్మాణాల తరహాలో, కృష్ణా నది ఒడ్డున ఆరు ఎకరాల విస్తీర్ణంలో 'అమరావతి ఐ' నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (DBFOT) పద్ధతిలో 30 ఏళ్ల లీజు ప్రాతిపదికన ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. దీని కోసం టెండర్లు ఆహ్వానించేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా అమరావతి, కృష్ణా నది అందాలను పర్యాటకులు వీక్షించేందుకు వీలు కలుగుతుందని, ఇది ప్రపంచ పర్యాటక పటంలో అమరావతికి ప్రత్యేక స్థానం కల్పిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**రాజధాని నిర్మాణ పనులకు ఊతం..** అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. హైకోర్టు భవనం బాహ్య సుందరీకరణ పనుల కోసం రూ. 547 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. అదేవిధంగా, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, ప్రిన్సిపల్ సెక్రటరీల నివాస భవనాల్లో హోమ్ ఆటోమేషన్, ఇతర ఆధునిక సౌకర్యాల కల్పన కోసం రూ. 94.90 కోట్ల పనులకు ఆమోదం తెలిపింది. రాజధానిలో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం ఏపీఐఐసీకి ఎనిమిది ఎకరాల భూమి కేటాయింపును

- 2లో

## రేపు సైకిలెక్కనున్న సీఎం చంద్రబాబు..
## రాష్ట్రవ్యాప్త కార్యక్రమానికి విశాఖ నుంచి శ్రీకారం

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా టీడీపీ సైకిల్ యాత్ర
- విశాఖలో సైకిల్ యాత్రలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు
- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చాటడమే లక్ష్యం
- ఇంధన సంక్షోభం దృష్ట్యా సైకిల్ వాడకం పెంచాలని పిలుపు



**అమరావతి,కలంకౌంటర్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ఒక మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు రేపు (జూన్ 5) రాష్ట్రవ్యాప్తంగా 'సైకిల్ యాత్ర' నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు విశాఖపట్నంలో హెలిప్యాడ్ నుంచి తన విడిది కేంద్రం వరకు సైకిల్‌పై ప్రయాణిస్తారని ఆయన తెలిపారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. "ప్రపంచం నేడు వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, తగ్గుతున్న పచ్చదనం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. పర్యావరణాన్ని కాపాడటం కేవలం ప్రభుత్వాల బాధ్యతే కాదు, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరం. ఈ ఆలోచనతోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు టీడీపీ సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టింది" అని ఆయన వివరించారు. సైకిల్ వినియోగం వల్ల కాలుష్యం, ఇంధన వినియోగం తగ్గడమే కాకుండా ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పల్లా పేర్కొన్నారు. చిన్న ప్రయత్నాలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయని, రేపు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తమ రోజువారీ కార్యక్రమాలకు సైకిళ్లను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా మన దేశంలో ఇంధన సంక్షోభం ఏర్పడిందని, అందుకే ప్రధాని

- 2లో

## భారత్ లో అత్యాధునిక స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టండి

- నోవోస్టల్ -- ఎం చైర్మన్ ఇవాన్ డెమ్చెంకోతో భేటీలో ఏపీ మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి



**సెయింట్ పీటర్స్ బర్గ్ (రష్యా),కలంకౌంటర్ :** రష్యాకు చెందిన ప్రముఖ మెటలర్జికల్ హోల్డింగ్ కంపెనీ నోవోస్టల్ -- ఎం సంస్థ చైర్మన్ ఇవాన్ డెమ్చెంకో తో ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సెయింట్ పీటర్స్ బర్గ్ లో సమావేశమయ్యారు. వేగవంతమైన పర్యావరణ అనుమతులు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశీయ మౌలిక సదుపాయాల మార్కెట్ మద్దతుతో దూసుకుపోతున్న భారత్ లో ఉన్నత శ్రేణి రీబార్, వైర్ రాడ్‌లను తయారుచేసే ఒక అత్యాధునిక స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీసిటీలో తక్షణ రైల్వే సైడింగ్ కనెక్టివిటీతో ఒక స్ట్రక్చరల్ సెక్షన్, రైల్వే ట్రాక్ రోలింగ్ మిల్లును ఏర్పాటుచేయాలని, చెన్నై -- బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలో ప్రాంతీయ ఆటోమోటివ్, షిప్‌బిల్డింగ్ పరిశ్రమలకు నేరుగా మెటీరియల్ సరఫరా చేసే ఒక ప్రత్యేకమైన హార్డ్‌వేర్ గాల్వనైజ్డ్ వైర్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని కోరారు. నోవోస్టల్-ఎమ్ సప్లయ్ చైన్ తో ప్రత్యేకమైన వాటర్‌ఫ్రంట్ బెర్త్‌లతో కూడిన ముడి పదార్థాల లాజిస్టిక్స్ హబ్‌ను అభివృద్ధి చేయడానికి ఒక జాయింట్ వెంచర్ ఏర్పాటుకు చొరవ చూపాలని ప్రతిపాదించారు. భారత్ లోని సౌర, పవన విద్యుత్ కారిడార్లతో అనుసంధానిస్తూ... లో-కర్బన్ ఉక్కు తయారీలో సహకార భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. నోవోస్టల్ -- ఎం చైర్మన్ ఇవాన్ డెమ్చెంకో మాట్లాడుతూ... స్టీల్ ప్రొడక్షన్, హోల్ సేల్ మెటల్ ఓర్ వ్యాపారంలో నిమగ్నమైన సంస్థ ఏటా 2.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తిచేసి, 60కిపైగా దేశాలకు ఎగుమతి చేస్తోందన్నారు. తమ సంస్థ మార్కెట్ విస్తరణలో భాగంగా భారతదేశంలోని నిర్మాణ, ఉత్పాదక రంగాలకు సెమీ-ఫినిష్డ్, లాంగ్ స్టీల్ ఉత్పత్తులను భారీ పరిమాణంలో ఎగుమతులపై దృష్టిసారించినట్లు చెప్పారు. మెటలర్జికల్ పోర్ట్‌ఫోలియో, పారిశ్రామిక ఫ్యాబ్రికేటర్లకు ప్రీమియం స్టీల్ బిల్లెట్లు, స్ట్రక్చరల్ రీబార్, హై-స్పీడ్ వైర్ రాడ్లు, ప్రత్యేక వెల్డింగ్ వైర్లను తాము సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మౌలిక సదుపాయాల సరఫరా వ్యూహంలో భాగంగా జాతీయ రైల్వే, హైవే ప్రాజెక్టుల్లో ముడి పదార్థాల కొరతను నివారించడానికి లాంగ్ స్టీల్, షేప్డ్ రోల్డ్ ఉత్పత్తులను అందిస్తున్నట్లు తెలిపారు. ముంబై, చెన్నై వంటి కీలక జలరవాణా మార్గాల్లో ఇంపోర్ట్ క్లియరెన్సులు, బల్క్ అమ్మకాలను డిస్ట్రిబ్యూషన్ నోడ్స్ సమన్వయం చేస్తాయని తెలిపారు. ఏపీ మంత్రి లోకేష్ చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని డెమ్చెంకో చెప్పారు.

## ఆంగ్రూ అభివృద్ధి చేసిన నూతన బీటీ పత్తి రకంను రైతులకు అందించిన మంత్రి అచ్చెన్నాయుడు

- రైతుల విత్తన వ్యయాన్ని తగ్గించి అధిక దిగుబడులు అందించే సరికొత్త పత్తి రకం
- ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకు మంత్రి అభినందనలు



**అమరావతి, కలంకౌంటర్ :** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఆంగ్రూ) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన నూతన బీటీ పత్తి రకం 'లాం బీజీ టూ-2208 (ఆదిత్య బీజీ-2)' విత్తనాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించి రైతులకు పంపిణీ చేశారు. విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంగ్రూ ఉపకులపతి డా. పాలడుగు వెంకట సత్యనారాయణతో కలిసి మంత్రి ఈ విత్తనాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రైతులు ప్రతి సంవత్సరం ప్రైవేట్ కంపెనీల నుంచి అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు చేపడుతున్న పరిశోధనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. పత్తి విత్తనాల్లో కల్తీ సమస్యల వల్ల రైతులు నష్టపోతున్న నేపథ్యంలో, ఆంగ్రూ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఈ నూతన రకం రైతులకు భరోసానిచ్చేలా ఉందన్నారు. బీటీ సాంకేతికతపై పేటెంట్ హక్కులు ముగిసిన అనంతరం సుమారు తొమ్మిదేళ్లపాటు శాస్త్రీయ పరిశోధనలు, అఖిల భారత స్థాయి పరీక్షలు నిర్వహించి ఈ రకాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. జాతీయ విత్తన విడుదల కమిటీ ఆమోదంతో విడుదలైన ఈ రకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చేసిన తొలి బీటీ పత్తి రకం కావడం గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా సాగుకు అనుకూలంగా ఈ రకాన్ని సిఫారసు చేసినట్లు తెలిపారు.

**అధిక దిగుబడులు, మెరుగైన నాణ్యత..** లాం బీజీ టూ-2208 రకం హెక్టారుకు 32 నుంచి 35 క్వింటాళ్ల వరకు దిగుబడిని ఇచ్చే సామర్థ్యం కలిగి ఉందని శాస్త్రవేత్తలు వివరించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న హైబ్రిడ్ రకాలతో సమానమైన దిగుబడిని ఇవ్వడంతో పాటు మెరుగైన దూది నాణ్యతను కలిగి ఉందన్నారు. ఇది సూటి రకం (వెరైటీ) కావడంతో రైతులు ప్రతి సంవత్సరం కొత్త విత్తనాలు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా, తమ పొలాల్లో పండించిన పంట నుంచి విత్తనాన్ని భద్రపరచుకొని తిరిగి వినియోగించుకోవచ్చని తెలిపారు. దీంతో విత్తనాలపై అయ్యే పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గుతుందన్నారు.

**పురుగులు, తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం..** ఈ రకం శనగ పచ్చ పురుగు, పొగాకు లద్దె పురుగు వంటి కాయ తొలిచే పురుగులను సమ-ర్థవంతంగా తట్టుకుంటుందని తెలిపారు. అదేవిధంగా పచ్చదోమ, తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక వంటి రసం పీల్చే పురుగుల ప్రభావాన్ని కూడా తగ్గించే లక్షణాలు కలిగి ఉందన్నారు. బ్యాక్టీరియల్ బ్లైట్, సర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు, తుప్పు తెగులు, వెర్రి తెగులు వంటి ప్రధాన వ్యాధులను తట్టుకునే సామర్థ్యం ఉండటంతో రైతులు పురుగు మందులు, తెగుళ్ల నివారణ మందులపై చేసే ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు.



## జనతా వారధి' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-కుట్టుబోయిన బ్రహ్మానందం పిలుపు



**కావలి,కలంకౌంటర్ :** భారతీయ జనతా పార్టీ (BJP) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమాన్ని కావలి డివిజన్ పరిధిలోని ప్రజలు పెద్ద ఎత్తునవినియోగించు కోవాలని జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు, కావలి డివిజనల్ జనతా వారధి ఇంచార్జ్ కుట్టుబోయిన బ్రహ్మానందం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కావలి, ఉదయగిరి, మరియు కోవూరు నియోజకవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి శుక్రవారం ప్రజలు తమ సమస్యలపై రాసిన వినతిపత్రాలను ఆయా మండలాల్లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయాల్లో అందజేయవచ్చు. శుక్రవారం సేకరించిన ప్రజల వినతులను, సోమవారం ప్రభుత్వం నిర్వహించే 'ప్రజా విజ్ఞప్తుల వేదిక' (గ్రీవెన్స్) కార్యక్రమంలో సంబంధిత ఉన్నతాధికారులకు అందజేసి, సమస్యల పరిష్కారానికి బీజేపీ తరఫున గట్టిగా కృషి చేయడం జరుగుతుంది.?బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి పిలుపుతో ఈ 'జనతా వారధి' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నట్లు కుట్టుబోయిన బ్రహ్మానందం వివరించారు. ఈ మూడు నియోజకవర్గాల పరిధిలోని ప్రజలు తమ మండలాల్లోని బీజేపీ కార్యాలయాలను సంప్రదించి, తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## ఏపీ ఆక్వా రైతు సంఘం కోశాధికారిగా దింటకుర్తి మధు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆక్వా రైతు సంఘాల ప్రతినిధుల సమక్షం లో జరిగినరాష్ట్ర స్థాయి సమావేశం లో ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతు సంఘంశ్ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది .ఈ నూతన కార్యవర్గం ఎన్నికలో కోశాధికారిగా బంటుమిల్లి మండలం మనిమేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ ప్రముఖ ఆక్వా రైతు కూటమి నాయకులు దింటకుర్తి మధుసూదన రావు (మధు)ను ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎన్నికైన దింటకుర్తి మధుసూదన్ రావును పలువురు గురు-ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఆక్వా రైతుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ఆక్వారైతు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మధు తెలిపారు

## అరాచక పాలనకు ముగింపు పలికిన ప్రజా ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తి

- స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా వేగంగా అడుగులు -- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచకాలు, అవినీతి, విధ్వంసకర విధానాలకు ప్రజలు ముగింపు పలికి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన చారిత్రక సందర్భానికి నేటితో రెండేళ్లు పూర్తయ్యాయని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా పారదర్శక పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం అనే మూడు మౌలిక లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. గత పాలనలో రాష్ట్రం ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక రంగాల్లో వెనుకబడిందని, ప్రజాస్వామ్య విలువలు దెబ్బతిన్నాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పునర్నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి ప్రధాన బలం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. "స్వర్ణాంధ్రప్రదేశ్" లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన ఆయన, ప్రజల సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. "ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకోవడం ఆనందదాయకం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో స్వర్ణాంధ్ర సాధన కోసం అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని సానా సతీష్ బాబు పిలుపునిచ్చారు.

## రేపు సైకిలెక్కనున్న సీఎం చంద్రబాబు.. రాష్ట్రవ్యాప్త కార్యక్రమానికి విశాఖ నుంచి శ్రీకారం

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా టీడీపీ సైకిల్ యాత్ర
- విశాఖలో సైకిల్ యాత్రలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోదీ ఇచ్చిన "నా దేశం – నా బాధ్యత" నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పల్లా సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంధన వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవడం ద్వారా ఇంధన సంక్షోభాన్ని, వాతావరణ కాలుష్యాన్ని అధిగమించవచ్చున్నారు. ఇంధన సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకునే ఈసారి మహానాడు కార్యక్రమాన్ని హైబ్రిడ్ విధానంలో నిర్వహించామని, సుమారు 24 లక్షల మంది కార్యకర్తలు డిజిటల్ వేదికగా హాజరై విజయవంతం చేశారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులు, ప్రజలు సైకిల్ యాత్రలో భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు 'నేను సైతం' అంటూ ముందుకు రావాలని కోరారు.





ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతల భేటీ. రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయాల పై నిర్వహించే కార్యక్రమాల కార్యాచరణ పై చర్చిస్తున్న నేతలు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఈ భేటీకి హాజరయ్యారు.

–అమరావతి,కలంకౌంటర్ :

# వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్ర విముక్తికి రెండేళ్లు

- విధ్వంసం...విద్వేషం...వినాశనం... ఇదే జగన్ ఐదేళ్ల పాలనకు నిర్వచనం
- వైసీపీ ఫేక్ బుక్‌లెట్లతో నిజాలు మారవు
- గొడ్డలి పోటు... వెన్నుపోటు... పేటెంట్ జగన్‌దే
- కేవలం 24 నెలల్లో అభివృద్ధి, సంక్షేమానికి కొత్త దిశ చూపిన కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,కలంకౌంటర్ :** వైసీపీ రాక్షస పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ విముక్తి పొంది రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీ అరాచక, విధ్వంసక రాజకీయాలకు చరమగీతం పాడారని, ప్రజల స్పష్టమైన తీర్పును అంగీకరించలేకనే వైసీపీ నాయకులు నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైసీపీ నిరసనలు ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానించే చర్యలేనని అచ్చెన్నాయుడు అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని, ప్రతిపక్షాల గొంతు నొక్కి, భయాందోళనల వాతావరణంలో పాలన సాగించారని మండిపడ్డారు. మహానాడు ఘన విజయాన్ని చూసి అసూయ, అక్కసు, ద్వేషంతో రగిలిపోతున్న వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మరోసారి ఫేక్ బుక్‌లెట్ విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం దురదృష్టకరమని మంత్రి తీవ్రంగా ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేసి, ప్రజల జీవితాలను చీకట్లోకి నెట్టిన వ్యక్తి ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. జగన్ పాలన అంటే అభివృద్ధికి గొడ్డలి పోటు, ప్రజాస్వామ్యానికి వెన్నుపోటు, రాష్ట్ర భవిష్యత్తుకు వినాశనం అని మండిపడ్డారు. జగన్ చరిత్ర మొత్తం చూస్తే గొడ్డలి పోటు, వెన్నుపోటుకు నిలువెత్తు నిర్వచనమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. తన బాబాయి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అసలు నిందితులను కాపాడుతూ న్యాయాన్ని ఖూనీ చేసిన వ్యక్తి జగనేనన్నారు. తెలంగాణకు చెందిన శివకుమార్ స్థాపించిన పార్టీని కబ్జా చేసి తన సొంత పార్టీగా మార్చుకున్న వ్యక్తి జగనేనన్నారు. తల్లి, చెల్లికి సైతం న్యాయం చేయకుండా మహిళా ఆస్తి హక్కులకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్‌దేనని విమర్శించారు. తన అవలక్షణాలను ప్రత్యర్థులపై రుద్దడం, చెప్పిన అబద్ధాన్ని వందసార్లు చెప్పడం జగన్ రాజకీయ శైలిగా మారిందన్నారు.

**ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం చీకట్లోకి..** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో చట్టవ్యవస్థ, పరిపాలనా వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమయ్యాయని అచ్చెన్నాయుడు విమర్శించారు. అధికార మదంతో ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన పాలన చివరకు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విధ్వంసం చేసిందన్నారు. అనాలోచిత నిర్ణయాలు, విచ్చలవిడి అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని, మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి నవ్యాంధ్రకు ఆశాకిరణమైన అమరావతిని నిర్వీర్యం చేశారని అన్నారు. రోడ్లను కనీసం మరమ్మతులు చేయకుండా రవాణా రంగాన్ని దెబ్బతీశారని, పారిశ్రామికవేత్తలను బెదిరింపులతో పొరుగు రాష్ట్రాలకు తరిమేశారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేశారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా రైతుల భూములకు అభద్రత సృష్టించారని, ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. రూ.1,600 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించకుండా అన్నదాతలను మోసం చేశారని అన్నారు. బటన్ నొక్కుతున్నామని ప్రచారం చేసుకుంటూ సంక్షేమ పథకాలపై అనేక ఆంక్షలు విధించి లక్షలాది మందిని లబ్ధికి దూరం చేశారని, తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై రూ.1.29 లక్షల కోట్ల భారం మోపారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి, మాఫియాలకు కేంద్రంగా మార్చి యువత భవిష్యత్తును నాశనం చేశారని, శాంతిభద్రతలను పూర్తిగా దెబ్బతీశారని అన్నారు.

**నవరత్నాలు కాదు... నవ మోసాలు..** జగన్ పాదయాత్ర హామీలు, వైసీపీ మేనిఫెస్టో హామీలలో 85 శాతం అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. తల్లికి వందనం పథకం కింద హామీ ప్రకారం ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇస్తున్న కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని చెప్పారు. అయితే ఇద్దరు పిల్లలకు అమ్మఒడి ఇస్తామని చెప్పి చివరకు ఒక్క బిడ్డకే పరిమితం చేసి వైసీపీ మోసం చేసిందన్నారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.14 వేలు, కేంద్రంతో కలిపి రూ.20 వేలు అందిస్తున్నామని, కానీ రైతు భరోసా పేరుతో జగన్ ఇచ్చిన హామీకి విరుద్ధంగా రాష్ట్ర నిధుల నుంచి కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చారని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా అమలు అవుతుంటే వైసీపీ పాలనలో ఆర్టీసీ ఛార్జీలు మూడుసార్లు పెంచారని గుర్తు చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారని అన్నారు.

**యువతను మోసం చేసిన జగన్..** నిరుద్యోగ భృతి రద్దు చేసి యువతకు అన్యాయం చేసిన వ్యక్తి జగనేనని అచ్చెన్నాయుడు విమర్శించారు. మెగా డీఎస్సీ హామీ ఇచ్చి ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదన్నారు. ఏపీపీఎస్సీని అవినీతిమయం చేశారని, పరిశ్రమలను తరిమివేసి ఉపాధి అవకాశాలను దెబ్బతీశారని ఆరోపించారు. రెండేళ్లలోనే లక్షలాది ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తోందన్నారు. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి 24 లక్షల ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామని చెప్పారు.

**సామాజిక న్యాయానికి తూట్లు పొడిచిన వైసీపీ..** బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్‌ప్లాన్ నిధుల్లో రూ.1.14 లక్షల కోట్లను దారి మళ్లించారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. పసుపు కుంకుమ, పెళ్లి కానుక వంటి పథకాలను రద్దు చేసి మహిళలకు అన్యాయం చేశారని అన్నారు. పెన్షన్ల విషయంలోనూ ప్రజలను మోసం చేశారని, సీఎం చంద్రబాబు నాయుడు ఒకేసారి పెన్షన్ పెంచితే జగన్ విడతలవారీగా పెంచి ప్రతి పెన్షన్‌దారుడికి వేల రూపాయల నష్టం కలిగించారని చెప్పారు. అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదల కడుపు కొట్టారని, మద్యనిషేధం హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు.

**నేరాలు, అరాచకాలకు ఐదేళ్లు..** వైసీపీ పాలనలో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు, విద్యార్థులు, దళితులు, రైతులు, వైద్యులు ఎవరూ రక్షణలో లేరని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజావేదిక విధ్వంసం నుంచి మొదలుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై దాడులు, దళిత యువకుల హత్యలు, వైద్యుల వేధింపులు, సోషల్ మీడియా పోస్టులకు కేసులు, అక్రమ అరెస్టులు, రాజకీయ కక్షసాధింపులు వరకూ రాష్ట్రాన్ని అరాచకానికి కేంద్రంగా మార్చారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడిని నిరాధార కేసులతో 53 రోజులు జైలులో పెట్టారని, కోడెల శివప్రసాద్ వంటి నాయకులను మానసికంగా వేధించి ప్రాణాలు తీసే పరిస్థితులు సృష్టించారని పేర్కొన్నారు.

**అధికారంలో లేకపోయినా విషప్రచారమే..** అధికారం కోల్పోయిన తర్వాత కూడా జగన్ తన వైఖరి మార్చుకోలేదని అచ్చెన్నాయుడు విమర్శించారు. అమరావతి నుంచి విశాఖ పెట్టుబడుల వరకు ప్రతి అభివృద్ధి కార్యక్రమంపై బురదజల్లడం ఆయన రాజకీయంగా మారిందన్నారు. పోలవరం, ఉచిత బస్సు ప్రయాణం, అమరావతి నిర్మాణం, పెట్టుబడులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, దేవాలయాలు, రైతులు, మహిళలు, దళితులను రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

**జగన్ అబద్ధాలు నమ్మేంత అమాయకులు కాదు ఆంధ్రులు..** ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఫేక్ బుక్‌లెట్లు విడుదల చేస్తే నిజాలు మారవని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. విధ్వంసం, విద్వేషం, దోపిడీ, అబద్ధాలు, నేరాలు, కక్షసాధింపులకు ప్రతిరూపమే జగన్ పాలన అని అన్నారు. గొడ్డలి పార్టీ ఐదేళ్ల చీకటి పాలన నుంచి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడి, కేవలం 24 నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణ దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## మైనారిటీల విద్యాభివృద్ధి కోసం కృషి

- మైనారిటీ,న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్
- మైనారిటీ విద్యార్థులకు సన్మానం





**అమరావతి,కలంకౌంటర్ :** మైనారిటీల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా కృషి చేస్తున్నదని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్రస్థాయిలో పదవ తరగతి, ఇంటర్ విద్యలో అత్యుత్తమ మార్కులు సాధించిన మైనారిటీ విద్యార్థులను గురువారం మంత్రి సన్మానించి ఆశీర్వదించారు. వెలగపూడి సచివాలయం మూడవ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విద్య తోనే తాము అనుకున్న ఉన్నత స్థాయికి యువత ఎదిగి దేశ నిర్మాణ ప్రక్రియలో పాలుపంచుకోగలరని అన్నారు. మైనారిటీ కుటుంబాల్లో విద్యార్థుల శ్రేయోభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇటీవలనే వక్ఫ్ బోర్డు ద్వారా తాలిం ఏ హునర్ పథకం క్రింద కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్ విద్య కోసం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభగలిగిన 250 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. మైనారిటీ కుటుంబాలలోని ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ఉచిత డీఎస్సీ శిక్షణ, పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మైనారిటీల సంక్షేమ శాఖ ఇంచార్జ్ సెక్రటరీ సూర్య కుమారి, మైనారిటీ కార్పొరేషన్ ఎండి యకూబ్ భాష, క్రిస్టియన్ కార్పొరేషన్ ఎండి శేఖర్, డిడి సరోజినీ, అధికారులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏపీ కేబినెట్ భేటీ.. 'అమరావతి ఐ' సహా కీలక ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

నిర్ధారించారు. రానున్న 9–10 నెలల్లో దీని నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**గ్రామీణ ఉపాధికి 125 రోజుల గ్యారెంటీ..** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్' (VBG-RAMAJI) పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జూలై 1, 2026 నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. దీని కింద ప్రస్తుతం ఉన్న 100 రోజుల ఉపాధి హామీని 125 రోజులకు పెంచారు. దీనివల్ల ప్రతి గ్రామీణ కుటుంబానికి అదనంగా ఏటా రూ. 7,675 లబ్ధి చేకూరుతుంది. ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు సమకూరుస్తాయి. అంతేకాకుండా, కూలీలకు 15 రోజుల్లోగా వేతనాలు చెల్లించాలని, ఆలస్యమైతే రోజుకు 0.05% చొప్పున వడ్డీ చెల్లించాలని నిబంధన విధించడం గమనార్హం.

**కొత్త పాలసీలతో ప్రగతి పథం..** విమానయాన పాలసీ: రాష్ట్ర విమానయాన రంగంలో భారీ లక్ష్యాలతో కొత్త పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2035 నాటికి ప్యాసింజర్ మార్కెట్ షేర్‌ను 4 శాతానికి, ఎయిర్ కార్గో మార్కెట్ షేర్‌ను 5 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త విమా నాశ్రయాలు, వాటర్ డ్రోమ్‌ల ఏర్పాటు, ఏరోస్పేస్ తయారీలో పెట్టుబడులను ఆకర్షించడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశాలు.

**బీచ్ షాక్ పాలసీ:** రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు గోవా, ఒరిస్సా తరహాలో బీచ్ షాక్‌ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పైలట్ ప్రాజెక్ట్‌గా తొలి దశలో చీరాలలోని సూర్యలంక, విశాఖపట్నం బీచ్‌లలో రెండేసి చొప్పున షాక్‌లను ఏర్పాటు చేస్తారు.

**అవయవదాన చట్టం:** అవయవదానం, అవయవ మార్పిడి కార్యకలాపాలను నియంత్రించేందుకు కేంద్రం తీసుకొచ్చిన 'ది ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్–2011'ను రాష్ట్రంలో అమలు చేసేందుకు కేబినెట్ నిర్ణయించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, అవయవాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈ చట్టాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురానున్నారు.

**వ్యవసాయం, పరిశ్రమలకు చేయూత..** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ప్యాకేజీ 5, 5ఎ పనులకు సంబంధించి అంచనా వ్యయాన్ని రూ. 352.6 కోట్ల నుంచి రూ. 796.66 కోట్లకు సవరిస్తూ కేబినెట్ పరిపాలన అనుమతులు ఇచ్చింది. అగ్రిగోల్డ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టుకు 21 పోస్టులను మంజూరు చేసింది. ఈ కేసుల పరిష్కారానికి మంత్రులతో ఒక సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం నెడ్‌క్యాప్ ద్వారా పలు కంపెనీలకు భూములు లీజుకు ఇచ్చే ప్రతిపాదనలకు కూడా ఆమోదం లభించింది.

**ఇతర కీలక నిర్ణయాలు..**

**శ్రీ సిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ:** తిరుపతి జిల్లా శ్రీ సిటీలో కొత్త ప్రైవేట్ యూనివర్సిటీ ఏర్పాటుకు వీలుగా ఏపీ ప్రైవేట్ యూనివర్సిటీ యాక్ట్–2016 సవరణకు ఆర్డినెన్స్ జారీకి ఆమోదం.

**అంతర్జాతీయ యోగా దినోత్సవం:** జూన్ 7 నుంచి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు రూ.10 కోట్లు మంజూరు.

**భూముల రీ–క్లాసిఫికేషన్:** గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు గ్రామంలోని 25 ఎకరాల 'ట్యాంక్ పోరంబోకు' భూమిని 'గ్రామ కంఠం'గా మార్చేందుకు నిర్ణయం. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.

**టీడీపీ కార్యాలయాలకు భూమి:** అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాల నిర్మాణానికి 66 ఏళ్ల లీజు ప్రాతిపదికన భూమి కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తంమీద, ఈ కేబినెట్ సమావేశం రాజధాని అమరావతి నిర్మాణాన్ని పరుగులు పెట్టించడం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడం, గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం, పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడం వంటి బహుముఖ లక్ష్యాలతో సాగింది. ఈ నిర్ణయాలు రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

# పంచ్ ప్రభాకర్ ను శిక్షించాలి-తటవర్తి





**కావలి,కలంకౌంటర్ :** ఆర్యవైశ్య జాతిని , మాజీ మంత్రి, దానశీలి టీజీ వెంకటేష్ ను కించపరుస్తూ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన పంచ్ ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కావలి పోలీస్ స్టేషన్ లో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శి తటవర్తి రమేష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం,తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయులు పుట్టిన జాతి,సమాజంలో శాంతి కోసం ప్రాణ త్యాగం చేసిన వాసవి అమ్మవారి చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. అన్ని వర్గాలను అభిమానిస్తూ సేవా దృక్పథం,సమాజ సౌభాగ్యం కోసం కృషి చేసే ఆర్యవైశ్యుల్ని కించపరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.పంచ్ ప్రభాకర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# నేను తప్పు చెయ్యను... చేయనివ్వను

**● అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టం ● కావాలని బురద జల్లుతుంటే, చూస్తూ ఊరుకోవాలా..? ● ప్రజలకు సుపరిపాలన అందించడమే నా లక్ష్యం ● ఈ రెండేళ్లలో 410 కోట్లతో అభివృద్ధి చేశా ● అభివృద్ధి అజెండాగా 2029 ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తా ● విమర్శించే వారికి ఇదే నా సవాల్ ● వెన్నుపోటుదారులెవరో ప్రజలకు తెలుసని వైసిపిపై విమర్శలు ● మీడియాతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని... నియోజకవర్గంలో జరిగిన ప్రగతిని వివరించారు. వైసీపీ నేతల విమర్శలు, ఆ పార్టీ హయాంలో చేసిన మోసాలు, జరిగిన అవినీతిపై మరోసారి విరుచుకుపడ్డారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తూ 18,558 మెజారిటీని కట్టబెట్టిన తరువాత.... వారికి ఎలా సేవ చేయాలా అనే దానిపైనే నిరంతరం ఆలోచిస్తున్నానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో 410 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కందుకూరు మున్సిపాలిటీతో సమానంగా మండలాల్లోనూ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇంతకుముందు ఏ ప్రభుత్వంలో ఇంత పెద్ద ఎత్తున పనులు జరిగాయో చెప్పాలని ఆయన ఎదురు ప్రశ్నవేశారు. అవినీతి లేకుండా సుపరిపాలన అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వివరించారు. కేవలం అభివృద్ధిని నమ్ముకుని 2029 ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని, తిరిగి ఎమ్మెల్యేగా గెలిచి, ప్రజాసేవ కొనసాగిస్తానని ఎమ్మెల్యే ధైర్యంగా ప్రకటించారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారందరికీ ఇదే నా సవాల్ అని అన్నారు. తల్లికివందనం, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్లు, పెంచిన పింఛన్లు, డీఎస్సీ, అమరావతి, పోలవరం నిర్మాణాలు, పోర్టులు, ఎయిర్పోర్టులు, లక్షల కోట్ల పెట్టుబడులు, భారీ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ పార్కులు, సీఎం రిలీఫ్ ఫండ్... ఇవన్నీ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలుగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. గంజాయి, గ్రావెల్, భూకబ్జాలు లాంటి ఆరోపణలపై ఎమ్మెల్యే గారు స్పందిస్తూ... అవన్నీ కొందరు సృష్టించిన అపోహలుగా కొట్టిపడేసారు. స్వతహాగా తాను తప్పు చేసి మనిషిని కానని, తన చుట్టూ ఉన్నవారు తప్పు చేసినా ఒప్పుకోబోనని కుండబద్దలు కొట్టారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎవరైనాసరే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో జరిగిన దారుణాల పురాణం ప్రజలందరికీ తెలుసని, అప్పట్లో విచ్చలవిడిగా వ్యవహరించిన వారే... ఇప్పుడు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెన్నుపోటు రాజకీయమంటూ చంద్రబాబును వైసీపీ విమర్శించడంపై ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది ఎవరు ? బాబాయిని చంపించింది ఎవరు ? ఒకసారి కోడికత్తి, ఇంకోసారి గులకరాయి, ఎన్నికలప్పుడు వివేకా హత్య... ఇలా ప్రతిసారి ఏదో ఒక డ్రామా తో ప్రజలను నమ్మించి మోసం చేయటం వెన్నుపోటు కాదా అని ప్రశ్నించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం, ప్రత్యేక హోదా, సిపిఎస్ రద్దు, ప్రత్యేక జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, నాణ్యమైన సన్నబియ్యం సరఫరా... వీటిపై మాట తప్పింది ఎవరన్నారు. గొడ్డలిపార్టీ అక్రమాలు, వెన్నుపోటు రాజకీయాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. తమ హయాంలో జరిగిన ఘోరాలను మరిచిపోయి వైసీపీ నేతలు విడ్డూరంగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తనపై ఎంతో నమ్మకంతో నియోజకవర్గ అభివృద్ధికి విరివిగా నిధులు ఇచ్చి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నాయకులు నారా లోకేష్ , మంత్రులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం,తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకోవడంలో ముందంజలో కందుకూరు - ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందజేసిన చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తంగా 36వ విడతలో భాగంగా 48 మందికి 25, 64,642 రూపాయల సహాయాన్ని ఇంటూరి నాగేశ్వరరావు అందించారు. ఇప్పటివరకు 35 విడతలలో 1313 మంది లబ్ధిదారులకు 10.42 కోట్ల రూపాయలు సహాయం చేయగలిగామని వెల్లడించారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదల జీవితాలకు వెలుగునిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకానికి క్రమం తప్పకుండా అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తు చేశారు. కందుకూరు నియోజకవర్గంలో పార్టీలతో సంబంధం లేకుండా, సహాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కందుకూరు నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. సహాయాలు అందుకున్న లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితి గురించి ఎమ్మెల్యే తెలుసుకుంటూ... కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని గుర్తుంచుకోవాలని సూచించారు. లబ్ధిదారులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పార్టీ నేతలు వడ్డేళ్ల రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, చుండూరి శ్రీను, ముచ్చు వేణు తదితరులు పాల్గొన్నారు.

# కటాఫ్ మార్కులు అందరికి సమానంగా ఉండాలి...

## లేదా ఓసి లకు 10 పర్సెంట్ తగ్గించాలి - కందనూరు వెంకట సుబ్బా రెడ్డి



**మైదుకూరు,కలంకౌంటర్ :** జే ఈ ఈ మెయిన్స్ లో కట్ ఆఫ్ మార్కులు ఓసి లకు 93.4, బిసిలకు 80.82, ఎస్ సి లకు 63.91, ఎస్ టి లకు 52.01, పి డబ్ల్యూ డి 0.0023 గా కట్ ఆఫ్ మార్కులుగా ఉన్నాయి .అదేవిదంగా అడ్వాన్స్ లో ఓసిలకు 92, బిసిలకు 82, ఎస్ సి /ఎస్ టి లకు 42 గా కట్ ఆఫ్ మార్కులు గా ఉన్నాయని ఈ విధంగా కట్ ఆఫ్ మార్కులు ఉండటం వలన ఓసి విద్యార్థులు చాలా తీవ్రంగా నష్టపోయారని ఓసి సంఘం వ్యవస్థపాక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బా రెడ్డి జాండ్లవరంలోని ఓసి సంఘం కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన ఆవేదన వ్యక్తం చేసారు. భవిష్యత్తు లో జరిగే జే ఈ ఈ మెయిన్స్ , అడ్వాన్స్ పరీక్షలలో కట్ ఆఫ్ మార్కులు అన్నీ వర్గాలకు సమానంగా పెట్టాలి లేదా ఓసిలకు కూడా 10 పర్సెంట్ కట్ ఆఫ్ మార్కులు తగ్గించాలని ఓసి సంఘం డిమాండ్ చేస్తున్నదని అయన అన్నారు. మన రాజకీయ నాయకులు ఓసివిద్యార్థులకు మెయిన్స్ అడ్వాన్స్ లో జరిగిన అన్యాయం గురించి మాట్లాడకపోవడం చాలా బాధాకరం అని ఓసి విద్యార్థుల శాపం ఓసి రాజకీయ నాయకులకు తప్పక తగులుతుందని అన్నారు. కళ్ళు మూసుకుపోయిన ఓసి రాజకీయ నాయకులు కళ్ళు తెరచి ఒకసారి కట్ ఆఫ్ మార్కులు ఓసి బిసి ఎస్ సి ఎస్ టి లకు గల తేడాలు చూడాలి .ఇప్పటికైనా కళ్ళు తెరచి ఓసి విద్యార్థులకు న్యాయం చెయ్యండి లేదంటే ఓసిల సత్తా చూపిస్తామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఓసి సంఘం అధ్యక్షుడు వేమిరెడ్డి చంద్ర ఓబుళరెడ్డి మైదుకూరు ఓసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ఉయ్యూరు మండల వైస్ ఎంపీపీగా బందెల




**ఉయ్యూరు,కలంకౌంటర్ :** ఉయ్యూరు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడిగా గండిగుంట-2 ఎంపీటీసీ బందెల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన ప్రత్యేక సమావేశములో ఉపాధ్యక్షుడి ఎన్నిక నిర్వహించగా వైసీపీకి చెందిన శ్రీనివాసరావు పేరును ఆపార్టీకి చెందిన గండిగుంట-1 గుండె పోతురాజు ప్రతిపాదించగా పెదఓగిరాల ఎంపీటీసీ కె నాగిరెడ్డి బలపరిచారు. ఉపాధ్యక్ష పదవికి మరెవ్వరూ పోటీ లేకపోవడంతో శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వి జ్యోతి ప్రకటించి ధృవీకరణ పత్రం అందచేశారు. వైస్ ఎంపీపీగా ఉన్న మదుసూదనరావు మృతి చెందడంతో ఆపదవి ఖాళీగా ఉన్న నేపధ్యంలో తిరిగి ఎన్నిక నిర్వహించారు. కాగా 10 మంది ఎంపీటీసీలకు ఏడుగురు వైసీపీ ఎంపీటీసీలు సమావేశానికి హాజరు కాగా టీడీపీ ఎంపీటీసీలు హాజరు కాలేదు. ఎంపీడీవో శేషగిరిరావు ఎన్నిక ప్రక్రి య పరిశీలించారు.

# వైసీపీ సైకో విధానాల నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిన రోజు ఇది: మంత్రి రాంప్రసాద్ రెడ్డి


**● రెండేళ్ల క్రితం కూటమికి ప్రజలు పట్టం కట్టిన వైనం ● విధ్వంసక పాలనకు ప్రజలు చరమగీతం పాడిన రోజు అన్న రాంప్రసాద్ రెడ్డి ● చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందని వ్యాఖ్య**



**అమరావతి, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పాలన అంతమై, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పునాది పడిన చారిత్రాత్మక తీర్పు వెలువడి నేటికి సరిగ్గా రెండేళ్లు పూర్తయిందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన.. జగన్ నేతృత్వంలోని అరాచక, విధ్వంసక పాలనకు ప్రజలు శాశ్వతంగా చరమగీతం పాడిన రోజు ఇదని అభివర్ణించారు. గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు రాష్ట్ర చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని మంత్రి తెలిపారు. "వైసీపీ సైకో విధానాల నుంచి రాష్ట్ర ప్రజలు పూర్తిగా విముక్తి పొందారు. రాష్ట్రాన్ని ఒక బందిపోటు దొంగల ముఠాలా నడిపిన తీరుకు ప్రజలు తమ ఓటు హక్కుతో గట్టి బుద్ధి చెప్పారు" అని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో వ్యక్తిగత కక్షలు, వేధింపుల రాజకీయాల వల్ల ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లోనూ దారుణంగా వెనుకబడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకే ప్రజలు కూటమికి అఖండ మద్దతు ఇచ్చి గెలిపించారని మంత్రి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ పునర్ వైభవాన్ని సంపాదించుకుంటూ, శరవేగంగా అభివృద్ధి బాట పట్టిందని స్పష్టం చేశారు. అమరావతిని పునర్నిర్మించడం అనేది కూటమి ప్రభుత్వ దృఢ సంకల్పానికి, నిబద్ధతకు నిదర్శనమని మంత్రి వెల్లడించారు. ఈ రెండేళ్ల స్వల్ప కాలంలోనే కూటమి ప్రభుత్వం అటు అభివృద్ధి, ఇటు సంక్షేమ రంగాల్లో ఎంతో స్పష్టమైన మార్పును తీసుకువచ్చిందని రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగానే తమ పాలన నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. వైసీపీ విధ్వంసానికి ముగింపు పలికి, రాష్ట్రంలో ఒక కొత్త అభివృద్ధి యుగానికి నాంది పలికిన ఈ రోజు (జూన్ 4) ఏపీ ప్రజల గుండెల్లో ఎప్పటికీ మరపురాని రోజుగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రత, రక్షణే ప్రథమ కర్తవ్యంగా

## పోలీసుల విస్తృత అవగాహన - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్







**విజయనగరం,కలంకౌంటర్ :** జిల్లా వ్యాప్తంగా మహిళలు మరియు చిన్నారుల భద్రత, రక్షణ, సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని లిజిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో మహిళలు, బాలికలు, చిన్నారులు భయరహిత వాతావరణంలో జీవించేందుకు అవసరమైన అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను భాగస్వాములను చేయడం, చట్టాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, స్వయం సహాయక సంఘాలు, మరియు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు, బాలికలు, చిన్నారులు తమ హక్కులు, భద్రతా చర్యలు, చట్టపరమైన రక్షణలు, అత్యవసర సమయంలో అందుబాటులో ఉండే సహాయ సేవల గురించి తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, స్టాకింగ్, ఈవ్‌టీజింగ్, సైబర్ వేధింపులు వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, పోలీసు శాఖ చేపడుతున్న చర్యలు, బాధితులు ఫిర్యాదు చేయడానికి ఉన్న సౌకర్యాలు వివరిస్తూ, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం బాధితులకు పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసా కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా పోక్సో చట్టం గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అదే విధంగా ప్రతి మహిళ తమ ఫోనులో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో పోలిసుల సేవలను శక్తీ యాప్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. విద్యార్థినులు లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకొనేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని, ప్రేమ వైపు ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలో ఉండే అన్ని విధ్యసంస్థలలో విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించి, స్వీయ రక్షణ పద్ధతులపై శిక్షణ అందించామని, ప్రమాదకర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, తమను తాము ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై నిపుణుల ద్వారా ప్రదర్శనలు నిర్వహించామని, ఈ శిక్షణ కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో మహిళలు, బాలికల భద్రత కోసం శక్తీ టీంలను ఏర్పాటు చేసామని, ఈ బృందాల ద్వారా నిరంతరం విద్యాసంస్థలు మరియు రద్దీ ప్రాంతాల వద్ద అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, ప్రత్యేక నిఘా ఉంచడం, మహిళలకు మరియు బాలికలకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలపై జరిగే నేరాల పట్ల జిల్లా పోలీసు శాఖ సున్నా సహన విధానాన్ని అవలంబిస్తోందని స్పష్టం చేశారు. అదేవిధంగా, మహిళలు మరియు చిన్నారులకు అందుబాటులో ఉన్న అత్యవసర సేవలు, హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181 మహిళా సహాయ కేంద్రాలు, బాధితుల పునరావాస సేవలు వంటి అంశాలపై కూడా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. మహిళలు, చిన్నారులపై ఎలాంటి నేరాలు, వేధింపులు, అన్యాయాలు జరిగినా వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయిల్ 100/112 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసు శాఖ బాధితుల గోప్యతను కాపాడుతూ, చట్టపరమైన సహాయం అందిస్తూ, వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజల సహకారం, అప్రమత్తత మరియు భాగస్వామ్యంతో మహిళలు, చిన్నారుల భద్రతను మరింత బలోపేతం చేయగలమని జిల్లా ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు అంటేనే మోసం.. మోసం అంటేనే చంద్రబాబు - వెలంపల్లి







**విజయవాడ,కలంకౌంటర్ :** చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ఎన్నికల ముందు ఇచ్చిన తప్పుడు హామీలతో ప్రజలను వంచించినందుకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో క్లస్టర్ 1లో "వెన్నుపోటుకు రెండేళ్లు" భారీ నిరసన కార్యక్రమం గురువారం నాడు స్థానిక పెజ్జోనిపేట పప్పుల మిల్లు సెంటర్ లో క్లస్టర్ ఇంచార్జ్ వాసా ఆదినారాయణ బాబు మరియు స్థానిక డివిజన్ అధ్యక్షులు మదిరి స్వామి వివేకానంద ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని 2024 కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో కాగితాలను పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక అబద్ధపు హామీలను ఇచ్చి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి కంటే ఎక్కువ పథకాలు అందిస్తామని నమ్మించి చంద్రబాబు నాయుడు గద్దెనెక్కారని, అధికారం లోకి వచ్చాక ఆంధ్ర రాష్ట్ర ప్రజల వీపున వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మహిళలను పూర్తిగా మోసం చేసిందని దుయ్యబట్టారు. 'ఆడబిడ్డ నిధి' పథకం ఊసే లేదని, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని అరాకొరగా మార్చేశారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి, మొత్తం 16 కేటగిరీలలో కేవలం 5 కేటగిరీలకే పరిమితం చేసి మహిళలందరినీ వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఇస్తామని, లేదంటే నిరుద్యోగ భృతి కల్పిస్తామని నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అలాగే 50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పెన్షన్లు ఇస్తామన్న హామీని కూడా గాలికొదిలేశారని ఎద్దేవా చేశారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అప్పుల భారం పెరిగిందే తప్ప, ప్రజలకు చేకూరిన లబ్ధి ఏమీ లేదని, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. "చంద్రబాబు అంటేనే మోసం.. మోసం అంటేనే చంద్రబాబు" అనేలా ఈ పాలన సాగుతోందని విమర్శించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత రాష్ట్రాన్ని ఉద్ధరించడం మానేసి పక్క రాష్ట్రాల చుట్టూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. 'ఆంధ్రలోనే ఏం పీకలేను, తెలంగాణకు వచ్చి ఏం పీకుతాను' అని పవన్ కళ్యాణ్ స్వయంగా వ్యాఖ్యానించడాన్ని ప్రస్తావిస్తూ, ఇలాంటి ఉపముఖ్యమంత్రి మన రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. 12 ఏళ్ల క్రితం పార్టీ పెట్టి, సొంత జెండాను కాకుండా పక్క పార్టీ జెండాలను మోయడమే పవన్ కళ్యాణ్ పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఎండి రుహుల్లా, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అసిఫ్, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు బండి పుణ్యశీల, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, యలకల చలపతిరావు, యరడ్ల ఆంజనేయ రెడ్డి, పడిగపాటి చైతన్య రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పడిపోయిన మహిళా న్యాయవాదులు స్లాబు గది...

## ● ఆర్ అండ్ బి అధికారులు మీరు ఎక్కడ???





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం జిల్లా కోర్టు పరిధిలోని మహిళా బార్ అసోసియేషన్ స్లాబ్ గురువారం ఉదయం ఒకసారిగా పడిపోయింది. ఆ సమయంలో మహిళా న్యాయవాదులు లేకపోవడం వల్ల ప్రాణహాని కలగలేదు. ఫర్నిచర్ ధ్వంసం అయింది. పురాతనమైన మచిలీపట్నం బార్ అసోసియేషన్ బిల్డింగు కోసం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ప్రత్యేక నిధులు కేటాయించి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చిన సమయంలో దురదృష్టవశాత్తు గురువారం పెద్ద ప్రమాదం తప్పింది. గురువారం ఉదయం మహిళా న్యాయవాదులుకి కేటాయించిన బార్ అసోసియేషన్ రూమ్ స్లాబు ఒకసారిగా పడిపోయింది. వేసవి సెలవులు కావడం వల్ల ఆ సమయంలో మహిళా న్యాయవాదులు విశ్రాంతి హాల్లో లేకపోవడం వల్ల ప్రాణా హాని తప్పింది. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం అప్పటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు బూరగడ్డ నిరంజన్ రావు హయాంలో బిల్డింగ్ నిర్మించిన తర్వాత బిల్డింగుకు ఏ విధమైన మరమ్మత్తులు చేయకుండా కాలయాపన చేయటం వల్ల ఈ ప్రమాదం కలిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం పర్యవేక్షణ చేసి రిపేరు చేయవలసిన ఆర్. అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఈ ప్రమాదం జరిగిందని బాలాజీ అన్నారు. ప్రమాదం జరిగిన టైంలో న్యాయవాదులు ఉన్నట్లయితే ప్రాణాలు పోయావని దానికి ఎవరు బాధ్యత వహిస్తారు అని బాలాజీ ప్రశ్నించారు. తక్షణమే బార్ అసోసియేషన్కు నిధులు కేటాయించి నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు ప్రధాన కార్యదర్శి సర్వాళ్ల అంతి కుమారి ఉన్నతాధికారులను కోరారు

# గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఉన్నత స్థాయి సమీక్ష

● సికిల్ సెల్ అనీమియా నిర్మూలన, పెసా చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి

● జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య




**విజయవాడ,కలంకౌంటర్ :** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి, గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలు, రాజ్యాంగ పరమైన రక్షణలు, ఉద్యోగుల సమస్యలపై ఉన్నత స్థాయి సమీక్షలు నిర్వహించామని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య మరియు సభ్యుల బృందం తెలిపారు. గిరిజనుల హక్కులను పరిరక్షించడం, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ఈ పర్యటనల ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. స్థానిక వివంతా (గేట్ వే) హోటల్ లో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య, కమిషన్ సభ్యులు జటోతు హుస్సేన్, నిరుపమ్ చక్మా, కమిషన్ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ సింగ్, డైరెక్టర్ డా. పి. కళ్యాణ్ రెడ్డి లతో మాట్లాడుతూ... రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కార్యక్రమాల అమలుతీరు, గిరిజన ప్రాంతాల్లోని వాస్తవ పరిస్థితులను సమీక్షించేందుకు నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎన్సీఎస్టీ) బృందం రాష్ట్రంలో పర్యటించామన్నారు. రాష్ట్ర స్థాయి సమీక్షకు ముందు రెండు నుంచి మూడు రోజుల పాటు గిరిజన ప్రాంతాల్లో పర్యటించి, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు, సమస్యలు, సూచనలు సేకరించడం కమిషన్ ఆనవాయితీ అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలతో సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ అనీమియా సమస్య తీవ్రతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఈ వ్యాధి నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా కళాశాలల్లో విద్యార్థులతో 'యువ సంవాద్' కార్యక్రమాలు నిర్వహిస్తూ, యువతలో ఆరోగ్య చైతన్యం, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేటి సోషల్ మీడియా యుగంలో యువత సరైన దిశగా పయనించాల్సిన అవసరం ఉందని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నిర్వహించే 'మన్ కీ బాత్', 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని తెలిపారు. పెసా చట్టం పరిధిలోని గిరిజన ప్రజలతో ప్రత్యేకంగా 'జన సంవాద్' కార్యక్రమం నిర్వహించి, వారి అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను కమిషన్ సేకరిస్తోందని చెప్పారు. గిరిజన స్వపరిపాలనకు ఉద్దేశించిన పెసా చట్టం పూర్తిస్థాయిలో అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల పర్యటనల్లో సేకరించిన ఫీడ్‌బ్యాక్‌ను సమగ్ర నివేదిక రూపంలో సిద్ధం చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు తెలిపారు. గవర్నర్ దృష్టికి కూడా కీలక అంశాలను తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన జరగబోయే రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో గిరిజనుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, పెసా చట్టం అమలు స్థితి, సికిల్ సెల్ అనీమియా నివారణ చర్యలపై సమగ్ర చర్చ జరపనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు, కమిషన్ కార్యక్రమాలు ప్రజల్లోకి చేరాలంటే మీడియా కీలక పాత్ర పోషిస్తుందని కమిషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. అందుకే ప్రతి పర్యటనలో మీడియాతో ప్రత్యక్షంగా మాట్లాడి, క్షేత్రస్థాయి అంశాలను ప్రజలకు చేరవేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎమ్.ఎమ్ నాయక్, డైరెక్టర్ ఎస్. భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళు..

● హామీల అమలులో కూటమి ఘోర వైఫల్యం - అన్నా రాంబాబు





**మార్కాపురం,కలంకౌంటర్ :** సూపర్ సిక్స్ పేరిట ఎన్నో హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మార్కాపురం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి గడియారం సెంటర్ లో వైఎస్సార్ విగ్రహం వద్ద ప్లే కార్డులతో నిరసన ప్రదర్శన చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా చేసి,డిఎస్సీలో అవకతవకలు చేసి అర్హులకు మొండి చేయి చూపారని విమర్శించారు. ఎన్నికల ముందు బూటకపు హామీలిచ్చి అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,చంద్రబాబు వెన్నుపోటుపై నినాదాలు చేశారు. అనంతరం వైఎస్సార్సీపీ శ్రేణులు కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో ప్రతులను చించి నిరసన తెలిపారు.

# అభివృద్ధి , సంక్షేమమే ఎమ్మెల్యే ఇంటూరి ధ్యేయం - పువ్వాడి మౌనిక



**కందుకూరు, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో యువతకు ఉపాధి , ఉద్యోగ అవకాశాలు , పేదలకు సంక్షేమ పథకాలు , రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు నడిపించడమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారే తప్ప ప్రతిపక్షాల మెప్పుకోసం కాదనే విషయాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని కందుకూరు నియోజకవర్గం ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్రంలోని ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని , సూపర్ సిక్స్ పథకాలను సంపూర్ణంగా అమలు చేస్తున్నా ఓర్వలేని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్యాలు మాట్లాడుతున్నారని మౌనిక ఆవేదన వ్యక్తంచేశారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారని , తల్లికి వందనం పథకం సక్రమంగా అమలు చేస్తున్నారని , మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించారని ఇంకా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని మౌనిక గుర్తుచేశారు. కందుకూరు నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభివృద్ధి , సంక్షేమ పథకాలను అందిస్తున్నారని దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేయడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకణం కట్టుకొని ముందు వరుసలో ఉంటున్నారని మౌనిక ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలతో పాటు పరిశ్రమలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కొట్లాడి కందుకూరు నియోజకవర్గానికి తీసుకోనివచ్చి అభివృద్ధి పథంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో కందుకూరు ను నిలబెట్టాలనే తపనతో పనిచేస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు పై అవినీతి ఆరోపణలు చేయడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే బుర్రాకు తగదని మౌనిక హెచ్చరించారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** ఇళ్లలో చెత్త మురుగు కాల్వలు, రోడ్లపక్కన పోయకుండా పారిశుధ్య కార్మికులకు అందచేసి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ ఎం సుబాష్ చంద్రబోస్ అన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక 20వ వార్డు రెల్లికానీ, పంచాయతీ మొదటి బజారులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మురుగుకాల్వల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు పారిశుధ్య కార్మికులతో కలిసి శుభ్రపరచి చెత్తకుప్పలు ఎత్తివేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** మెరుగైన విద్యాబోధనతో పాటు అన్ని మౌళిక సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని డీవైఈవో ఐ పద్మారాణి అన్నారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్లో భాగంగా గురువారం ఉయ్యూ రులో పర్యటించి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, రాగి జావ, వేరుశనగచిక్కి పౌష్టికాహారం అందచేస్తున్నారని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, మూడు జతల యూనిఫామ్ ప్రభుత్వం అందచేస్తుందని తెలియ చేశారు. 2వ వార్డు పాఠశాల హెచ్ఎం సూర్యలక్ష్మి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ శివసాయి ప్రసాద్ పాల్గొన్నారు..

# కంప్యూటర్ ప్రాథమిక పరిజ్ఞానం పై అవగాహన



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** ఉయ్యూరు గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం కంప్యూటర్ కంప్యూటర్, కీబోర్డు, ఉపయోగించే విధానం, ఫండమెంటల్స్ పై ఉపాధ్యాయుడు వి గోపాల కృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం చెస్, క్యారమ్స్ ఆటలు ఆడించారు. జనరల్ నాలెడ్జిపై విద్యార్థులను ప్రశ్నించి గుర్రాల మదు సూదనరావు, మాజీ చైర్మన్ వి సత్యనారాయణ బహుమతులు అందచేశారు. గ్రంథాలయ అధికారి రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com